క్లుప్తంగా

ఈవీఎం కమిషనింగ్ పరిశీలన



ఈవీఎం కమిషనింగ్‌లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జ్యోతి నిలయం పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ఈవీఎం కమిషనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 364 కంట్రోలింగ్ యూనిట్లు, 411 వివి ప్యాడ్లు, 1,099 బ్యాలెట్ యూనిట్స్ ఉండగా ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు మూడు యంత్రాలు చొప్పున పంపిణీ చేయటం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఇందు కోసం ఈవీఎంల్లోకి బ్యాలెట్ పేపర్లను పెట్టి ఎన్నికలకు సిద్ధం చేశారు. కాగా ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, కల్లూరు ఆర్డీఓ రాజేందర్‌గౌడ్, తహసీల్దార్ యోగేశ్వరరావు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు పరిశీలించారు.

నిర్భయంగా ఓటు వేయండి



సత్తుపల్లిలో 2కే రన్ నిర్వహిస్తున్న ఆర్డీఓ సీహెచ్ రాజేంద్రగౌడ్, కమిషనర్ రవిబాబు

సత్తుపల్లిటౌన్: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లందరూ నిర్భయంగా నిజాయితీతో ఓటు హక్కు వినియోగించుకోవాలని కల్లూరు ఆర్డీఓ సీహెచ్ రాజేంద్రగౌడ్, మున్సిపల్ కమిషనర్ రవిబాబు అన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యాన ఆదివారం స్థానిక అర్బన్‌పార్కు నుంచి రింగ్ సెంటర్ మీదుగా హనుమాన్‌నగర్ వరకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ 2కే రన్ నిర్వహించారు. నూరుశాతం పోలింగ్ జరిగేందుకు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీఎల్‌ఎం గుడిపూడి సుజాత, జేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ విజయ్‌కుమార్, అధ్యాపకురాలు ఎం.మాధవి, కె.రాజ్యలక్ష్మి, పీర్ సాహెబ్‌తో పాటు ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ వాలంటీర్లు, విద్యార్థులు, మున్సిపల్ ఏఈ సురేష్, అంగన్‌వాడీ టీచర్లు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

బోనకల్: మండలంలోని కలకోట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ యువతి ఆదివారం హైద్రాబాద్‌లో మృతి చెందింది. వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన కొత్తగుండ్ల పురుషోత్తం, సుసీలమ్మ ఏకైక కుమార్తె మౌనిక (27) ఎమ్మెస్సీ బీఈడీ పూర్తి చేసింది. ఆమెకు ఇటీవల లివర్‌కు సంబంధించిన సర్జరీ జరిగింది. హైద్రాబాద్ యశోద హాస్పిటల్ నుంచి నిమ్స్‌కు తరలించి వైద్యం అందించినా.. ఫలితం లేకపోవడంతో మృతి చెందింది. ఒక్కగానొక్క కూతురు మృతి చెందడడంతో తల్లిదండ్రులు రోధిస్తుండడంతో పలువురు కంటతడి పెట్టారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన ప్రైవేట్ అంబులెన్స్

– ఇద్దరికి గాయాలు

కారేపల్లి: ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఓ ప్రైవేట్ అంబులెన్స్ ఢీ కొట్టిన ఘటన పోలంపల్లి క్రాస్‌రోడ్డు సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన లకావత్ రాజేష్, లకావత్ రమేష్‌లు ద్విచక్రవాహనంపై ఇల్లందు వైపు వెళ్తుండగా, ఇల్లందు నుంచి ఖమ్మంవైపు వస్తున్న అంబులెన్స్ వేగంగా ఢీ కొట్టింది. దీంతో రాజేష్, రమేష్‌లకు గాయాలు కావటంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దీనికి సంబంధించి కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేసు నమోదు

చింతకాని: మండల పరిధిలోని నేరడ గ్రామానికి చెందిన అల్లిక రామకృష్ణపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రహదారి విషయంలో రామకృష్ణ, గంగరాజు అను ఇరువురు ఘర్షణ పడి గంగరాజును రామకృష్ణ కొట్టాడు. బాధితుడి చేసిన ఫిర్యాదు మేరకు రామకృష్ణపై ఎస్సై నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

గోపాలకృష్ణ మృతికి నివాళి

కల్లూరు: కల్లూరు పంచాయతీ పరిధిలోని శాంతినగర్‌లో భవన నిర్మాణ కార్మికుడు గుండ్ర గోపాలకృష్ణ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. ఇఫ్టూ మండల కార్యదర్శి నల్లగట్ల సీతారాములు ఆ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశాడు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి పుల్లారావు జోహార్లు అర్పించారు.

ప్రజా సేవ కోసమే..

కల్లూరు/వేంసూరు: ప్రజలకు సేవ కోసమే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి తెలిపారు. ఆదివారం రాత్రి కల్లూరులో, వేంసూరులోని మర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యతను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. అదే విధంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికలలో తమను ఆదరించినట్లుగానే పార్లమెంట్ ఎన్నికల్లో రఘురాంరెడ్డిని ఆదరించాలన్నారు. ఎంపీ అభ్యర్థి రాఘురాంరెడ్డి మాట్లాడుతూ.. జిల్లా ప్రజలు తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీ రెండు తోడు దొంగ పార్టీలని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బాలసాని, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, నున్నా రామకృష్ణ, పసుమర్తి చందర్‌రావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సత్యంబాబు, భాగం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చాకాయల సోమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, అట్లూరి సత్యనారాయణరెడ్డి, మందపాటి రాఘవరెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి, వెల్ది జగన్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కల్లూరు: మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పక్కన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం, ఎమ్మెల్యే రాగమయి, నాయకులు

కాంగ్రెస్ నాయకులను నిలదీయండి

వైరా/కొణిజర్ల/తల్లాడ: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అబద్దాలు మోస పూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, పార్లమెంట్ ఎన్నికల్లో మోసపోకుండా బీఆర్‌ఎస్ అభ్యర్థి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఆదివారం ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుతో కలిసి వైరాలో, కొణిజర్ల మండల కేంద్రంలో, తల్లాడలోని కుర్నవల్లి గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ కార్యకర్తలు బాణా సంచా, డప్పులతో వారికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో రవిచంద్ర మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ పాలనను, ప్రసుత కాంగ్రెస్ పాలనను ప్రజలు పోల్చుకోవాలన్నారు. బీఆర్‌ఎస్ నామా నాగేశ్వరరావు పక్కా లోకల్ అని జిల్లా ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడని పార్లమెంట్ లో తెలంగాణ కోసం కొట్లాడిన ఏకైక నాయకుడన్నారు. అదే విధంగా నామ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న పథకాలను అమలు చేయకుండా పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగటానికి ఎలా వస్తున్నారని తెలిపారు. పథకాలు అమలు చేశాకే ఓట్లు అడగాలన్నారు. తనను గెలిపిస్తే కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ గెలిచే మొట్ట మొదటి సీటు ఖమ్మం సీటే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్, ఆర్‌జేసీ కృష్ణ, కూరాకుల నాగభూషణం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు ముళ్లపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జునరావు, మాదినేని సునీత, బాణాల వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్‌జేసీ కృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు పోట్ల కవిత, నాయకులు బోడపోతుల వెంకటేశ్వర్లు(బాబు), డేరంగుల బ్రహ్మం, చల్లా మోహన్‌రావు, పాముల వెంకటేశ్వర్లు, అయిలూరి ప్రదీప్ రెడ్డి, రెడ్డెం వీర మోహన్‌రెడ్డి, వెంకట్‌లాల్, పోతురాజు వెంకటయ్య, శివారెడ్డి, శీలం కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైరా: మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, పక్కన నామ నాగేశ్వరరావు

కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరారూరల్: కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రమసహాయం రఘురాంరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గొల్లపూడి గ్రామంలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సమక్షంలో.. ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ నంబూరి కనక దుర్గ, వైరా మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర కోటయ్య, గొల్లపూడి మాజీ సర్పంచ్ మేడూరి రామారావు, పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. దీంతో వారికి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 150 రోజుల్లోనే 5 గ్యారంటీలను అమలు చేసిందని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని స్పష్టం చేశారు. ఎంపీ అభ్యర్థి రమసహాయం మాట్లాడుతూ.. మతవిద్వేషాలు సృష్టించే బీజేపీ ప్రభుత్వానికి దేశ ప్రజలు త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెబుతారని.. కాంగ్రెస్ విజయమే ధ్యేయంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, శీలం వెంకటనర్సిరెడ్డి, దాసరి దానియేలు, మచ్చా బుజ్జి, పమ్మి అకోక్, దార్నా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం



ఖాజీపురంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసిన విద్యుత్ సిబ్బంది

మధిరరూరల్: మండలంలోని కృష్ణాపురం, ఖాజీపురం గ్రామాల్లో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యను విద్యుత్ శాఖ అధికారులు ఆదివారం పరిష్కరించారు. కొద్దిరోజులుగా ఈ గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన విద్యుత్ శాఖ రూరల్ ఏఈ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది ఆయా గ్రామాల్లో 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో లో వోల్టేజ్ సమస్య తీరినట్లయింది. ఈ సందర్భంగా రూరల్ ఏఈతో పాటు సీనియర్ లైన్‌మెన్ పరిమి సత్యనారాయణ, జూనియర్ లైన్ మెన్ నాగరాజు, జ్వాలా కృష్ణకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయం

కల్లూరు: అంబేడ్కర్ నగర్‌కు చెందిన ఓ నిరుపేద విద్యార్థికి స్థానిక అంబేడ్కర్ ఫౌండేషన్ వారు.. దాతల నుంచి రూ.40 వేలు సేకరించి అందజేశారు. విద్యార్థి మాచర్ల రత్నకుమార్ అనారోగ్యంతో బాధపడుతుండగా అంబేడ్కర్ ఫౌండేషన్ వారు గుర్తించి ఆర్థికసాయం అందించేందుకు ముందుకొచ్చారు. స్థానికంగా ఫౌండేషన్ వారు అనేక సంవత్సరాల నుంచి సామాజిక సేవా కార్యక్రమాలు పేదలకు, నిరుపేద విద్యార్థులకు తమ వంతుగా చేయూత నిస్తూ సహకరిస్తున్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు తిరుమల మత్తయ్య, బీరవల్లి శ్రీనివాస్, బైర్ల కాంతారావు, దామాల ప్రసాదరావు, బి.రాంబాబు, జె.కృష్ణయ్య, ఉబ్బన గోపాలస్వామి, ఉబ్బన బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

తల్లాడ: తనను ఎంపీగా గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు అన్నారు. తల్లాడ పట్టణంలో ఆదివారం రాత్రి ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు కోలాట, డప్పు దళాలతో తల్లాడలో ఘన స్వాగతం లభించింది. బీజేపీ అభ్యర్థి మహిళలతో కలిసి కోలాటం వేశారు. డప్పు కొట్టి ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా తల్లాడ రింగ్ రోడ్ సెంటర్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా 400 సీట్ల టార్గెట్‌లో ఖమ్మంను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నాన్ లోకల్ అనీ.. బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గతంలో గెలిచి ప్రజలకు అందుబాటులో ఉండకుండా వ్యాపారాలు, డిల్లీ స్థాయిలో పైరవీలతో కాలం వెళ్లదీశాడన్నారు. తాను గెలిస్తే తల్లాడకు 24 గంటల హాస్పత్రి, జూనియర్ కళాశాల, శీతల గిడ్డంగి, వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, టీడీపీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు నంబూరి రామలింగేశ్వరరావు, రాఘవరావు, మున్నా మిశ్రా, చల్లా తిరుమలాదేవి, చల్లా నాగులు, గాదె కృష్ణారావు, తొండపు మధు, సుధాకర్, రవితేజ, మట్టా ప్రసాద్, అశోక్, దారెల్లి వెంకటేశ్వరరావు, తమ్మిశెట్టి కృష్ణ, నన్నపనేని శారద, కిరణ్, నరేష్ పాల్గొన్నారు.



డప్పు కొడుతూ ప్రచారం చేస్తున్న తాండ్ర వినోద్‌రావు

కాంగ్రెస్‌లోకి చేరికలు



సత్తుపల్లిలో.. కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

చింతకాని/సత్తుపల్లిరూరల్: మండలంలోని అనంతసాగర్ గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సమక్షంలో ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. అదే విధంగా సత్తుపల్లిలోని బీఆర్‌ఎస్ నుంచి పలువురు జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, చల్లగుళ్ల నర్సింహారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలోకి చేరిన వారికి దుర్గాప్రసాద్, దయానంద్ లు పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సౌజన్య, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరభద్రం, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు భాస్కర్, గోపి, నాగార్జున్, రామారావు, కోటేశ్వరరావు, రవి, శ్యాం సుందర్, ఆదినారాయణ , మాజీ ఎంపీటీసీ మారేశ్వరరావు, రామాంజనేయులు, ఎస్‌కె రంజాన్ అలీ, నాగేష్, ఆదినారాయణ, వెంకన్న కృష్ణ, రామకృష్ణ, శ్రీను, గోపాలకృష్ణ, సోములు, రమేష్, వెంకన్న, హరి, రమేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి..



బీజేపీలో చేరిన వారితో ఎంపీ అభ్యర్థి వినోద్‌రావు

కారేపల్లి: మండలంలో బీఆర్‌ఎస్ పార్టీకి గట్టిషాక్ తగిలింది. 9మంది మాజీ సర్పంచ్‌లు, ఒక ఎంపీటీసీ సభ్యుడు బీఆర్‌ఎస్‌ను వీడి.. ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు సమక్షంలో ఆదివారం ఖమ్మంలో కాషాయం కండువ కప్పుకున్నారు. బీజేపీలో చేరిన వారిలో.. మాణిక్యారం, అప్పాయిగూడెం, రేగులగూడెం, నానునగర్‌తండా, కొత్తతండా, ఉమ్మడి గిద్దెవారిగూడెం, ఉమ్మడి సీతారాంపురం, బోటితండా పంచాయతీల మాజీ సర్పంచ్‌లు భూక్యా రంగారావు, అజ్మీర అరుణ, ఈసం అరుణ, మాలోత్ రాంజీ, తేజావత్ మంగమ్మ, వాంకుడోతు కృష్ణ, ధరావత్ రాజు, ధర్మసోత్ మౌనిక, దుబ్బతండా ఎంపీటీసీ సభ్యుడు ధరావత్ పాండ్యానాయక్‌తో పాటు, బీఆర్‌ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, నాయకులు వాంకుడోత్ సూక్యానాయక్‌లు ఉన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఫాదర్లు

వైరా: వైరాలోని పునీత జోజప్ప గారి దేవాలయం (ఆర్‌సీఎం చర్చి) 40వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్ కనపర్తి ప్రకాశం, ఆంథోని, కొరివి థామస్, మర్సకట్ల శ్రీకాంత్, జే రూబెన్, లూర్దు కిరాన్, అజయ్, అరుళ్ ప్రకాశం, జోజప్ప ఫాదర్ల నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు, దివ్యబలి పూజ నిర్వహించారు.

కుట్టు మిషన్ వితరణ

వైరా/కొణిజర్ల: వైరా లయన్స్‌క్లబ్ రీజినల్ జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు లక్ష్మీరాజ్యం దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వారి సహకారంతో వైరా, కొణిజర్లకు చెందిన నిరుపేద మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్‌రావు, జీఎంటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, అబ్బూరి రమేష్, చింతోజు నాగేశ్వరరావు, రాము, శ్రీనివాసరావు, శ్రీను, లయన్స్ సభ్యులు తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, వేముల హనుమంతరావు, గుడిపూడి జనార్థన్, డాక్టర్ డీపీసీ రావు, కృష్ణమూర్తి, శ్రీరామ్, కొణిజర్ల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దొండపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చాలి

మధిరరూరల్: దెందుకూరు గ్రామంలో బిఎస్‌ఎన్‌ఎల్ లైన్ ఏర్పాటు కోసం తవ్విన గుంతలను వెంటనే పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇటీవల కేబుల్ లైన్ ఏర్పాటు కోసం దెందుకూరు రైల్వే ఓవర్ బ్రిడ్జి పక్కన తవ్విన గుంతను సదరు కాంట్రాక్టర్ పూడ్చలేదు. ఆదివారం అటుగా వెళ్లిన ట్రాక్టర్ గుంతలోకి దిగింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. గ్రామంలో ఉన్న ఇటువంటి గుంతలను వెంటనే పూడ్చి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

పిడుగుపాటుతో ఇద్దరికి గాయాలు

కారేపల్లి: కారేపల్లిలో కురిసిన వడగండ్ల వర్షానికి కరెంట్ స్తంభాలు కుప్పకూలిపోయాయి. జమాళ్లపల్లి గ్రామం వద్ద చేనులో పనిచేస్తున్న తెల్లగొర్ల బద్రితో పాటు, మరో వ్యక్తి పిడుగు పాటుకు గురై గాయాలు కావటంతో వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

మానవ సంబంధాలను పెంపొందించుకోవాలి



అనూషను సన్మానిస్తున్న కలయిక వాకర్స్‌క్లబ్ బాధ్యులు

మధిర: విద్యార్థులు చదువుతోపాటు మానవ సంబంధాలను పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ అన్నారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను చాటిన విద్యార్థులను మధిర మున్సిపాలిటీ పరిధిలోని అంబారుపేట పలగాని వెంచర్‌లో కలయిక వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు ఇరుకుళ్ల బాల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాల్గొని మాట్లాడారు. సీనియర్ జర్నలిస్టు బాగి బాలస్వామి కుమారుడు శశాంక్ ఇంటర్‌లో, కుమార్తె అనూష పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో వారికి ప్రశంసాపత్రాలతో పాటు గోల్డ్ మెడల్ అందించారు. కార్యక్రమంలో కలయిక వాకర్స్‌క్లబ్ గౌరవాధ్యక్షుడు వేమూరి సునీల్, టీపీ రెడ్డి, శ్రీనివాసరావు, మధిర స్విమర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నరసింహారెడ్డి, యార్లగడ్డ నరసింహారావు, మిరియాల రమణగుప్త, మున్సిపల్ కౌన్సిలర్ కోనా ధనికుమార్, చెరుకూరి కృష్ణారావు, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రఘురాంరెడ్డిని గెలిపించాలని ప్రచారం

ప్రచార పర్వం

ఎర్రుపాలెం: కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్యతో పొత్తుల సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల నాయకులు బండారు నర్సింహారావు,అనుమోలు కృష్ణారావు, కడియం శ్రీనివాసరావు, శీలం శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

అన్నారుగూడెం గ్రామంలో..

తల్లాడ: ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాడ వాడలా ప్రచారం నిర్వహించి వాల్ పోస్టర్లు అంటించారు. నాయకులు తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, ముస్లీంమైనార్టీ నాయకులు షేక్ యాకూబ్ పాషా, రావుల గోపయ్య గౌడ్, పులి రఘు, తోట నర్సు, కోసూరి రామారావు, పడాల లక్ష్మణ్‌రావు, సీపీఎం నాయకులు పులి వెంకటనరసయ్య తదితరులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్లు అంటించి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్, సీపీఎం నాయకులు

'నామ'ను గెలిపించాలని..

ఎర్రుపాలెం: బీఆర్‌ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా నామ నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ కోరారు. ఆదివారం మండలంలోని సఖినవీడు, తక్కెళ్లపాడు, మీనవోలు, పెద్దగోపవరం తదితర గ్రామాల్లో మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, జెడ్పీటీసీ శీలం కవిత, మండల కమిటీ అధ్యక్షులు పంబి సాంబశివరావులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కోటేశ్వరరావు, కిశోర్, కృష్ణారావు, నాయకులు పవన్‌కుమార్, కాశేశ్వరరావు, భాస్కర్, శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.




సఖినవీడులో ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్

కాంగ్రెస్‌ను గెలిపించాలి

వైరా: కురమల, యాదవుల సంక్షేమానికి ఖమ్మం పార్లమెంట్‌కు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య పిలుపునిచ్చారు. ఆదివారం వైరాలో గుమ్మా రోశయ్య అధ్యక్షతన నిర్వహించిన కురుమ సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. జవ్వాజి కృష్ణయ్య, బోళ్ల గంగారావు, నాగరాజు, రామారావు, పరశురామ్, నల్లగొర్ల భరత్, గోపీ, కిషోర్, రామకృష్ణ, నాగరాజు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరు మండలంలో..



మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు వీరభద్రం

ఏన్కూరు: కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని సీపీఎం జిల్లా నాయకుడు భూక్యా వీరభద్రం అన్నారు. ఆదివారం మండలంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉభయ కమ్యూనిస్టులు, టీజేఎస్ బలపరిచిని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మారంపుడి రోశయ్య, ఎర్రబాబు, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, వేముల కృష్ణప్రసాద్, స్వర్ణ నరేందర్, బానోత్ బాలాజీ, ముక్తి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొణిజర్ల: కురమలు, యాదవుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురామరెడ్డికే కురమ యాదవుల సంపూర్ణ మద్దతు ఉంటుందని అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షుడు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఎంపీపీ గోసు మధు, వైరా ఏఎంసీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య అన్నారు. ఆదివారం గూదె భద్రయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కొణిజర్లలో సంఘం సమావేశంలో వారు వారు మాట్లాడారు. నాయకులు సవళ్ల ముత్తయ్య, బండారు కృష్ణయ్య, చింతల ఎల్లిబాబు, తుప్పతి వీరబాబు, బండారు పుల్లయ్య, పదిమెల నరేష్, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

చింతకాని: లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపుకు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జమ్ముల జితేందర్‌రెడ్డి సీపీఐ, సీపీఎం నాయకులకు సూచించారు. మండల పరిధిలోని కొదుమూరు గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన సీపీఐ, సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శులు పావులూరి మల్లికార్జున్‌రావు, మడుపల్లి గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం..



మాట్లాతున్న ఆర్‌టీఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్

కారేపల్లి: రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆర్‌టీఐ మాజీ కమీషనర్ జి.శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం కారేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సురేందర్ మనియార్, నాయకులు గుగులోతు భీముడునాయక్, ఎండీ హనీఫ్, ఓయూ నాయకులు ప్రవీణ్‌కుమార్, ఎం.అనీల్‌కుమార్, రాజశేఖర్ యాదవ్, రంజిత్‌సింగ్, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. అతలాకుతలం

మండలంలోని పలు గ్రామాల్లో వడగండ్ల వాన ఆదివారం బీభత్సం సృష్టించింది. అప్పటి వరకు తీవ్ర ఉష్ణోగ్రత, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలు, ఒక్కసారిగా గాలిదుమారంతో పాటు, వచ్చిన వడగండ్ల వాన, పిడుగుపాటుకు భయభ్రాంతులకు గురయ్యారు. గాలిదుమారానికి పలు రహదారులపై చెట్టుకొమ్మలు విరిగిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడగా అధికారులు జేసీబీ సాయంతో కొమ్మలు తొలగించడంతో రాకపోకలు యథావిధిగా కొనసాగాయి. గ్రామం వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ స్తంభాలు కుప్పకూలిపోయాయి. దీంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.

– సాక్షి నెట్‌వర్క్



ముదిగొండ: పారిశ్రామిక ప్రాంతంలో చెట్టు కొమ్మలు రోడ్డుపై అడ్డంగా పడిన దృశ్యం



కారేపల్లిలో పడిన వడగండ్లు